# సింహరాశిఫలితములు

మఖ: 1,2,3,4 పాదములు
పుబ్బ: 1,2,3,4 పా॥ ఉత్తర: 1 పాదం



| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 14 | వ్యయం | - | 2 |
| రాజపూజ్యం | - | 1 | అవమానం | - | 7 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 2ట లోహమూర్తి. తదుపరి 3ట తామ్ర మూర్తి. శని వత్సరమంతయు 5ట రజితమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 1ట, కేతువు 7ట రజితమూర్తులు తదుపరి రాహువు 12ట, కేతువు 6ట సువర్ణమూర్తులు.

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు  కుటుంబ స్థానంలోను తదుపరి వత్సరాంతము వరకు తృతీయమందు సంచరించును. శని వత్సరాది జూన్ 19 వరకు ధనుస్సు నందును తదుపరి వక్రముచే అక్టోబరు 25 వరకు అర్ధాష్టమ స్థానము, తదుపరి అక్టోబరు 26 నుండి సంవత్సరాంతము వరకు ధనూరాశి యందును సంచరించును. రాహువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు జన్మస్థానమందు తదుపరి వ్యయమందు కేతువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు సప్తమ స్థాన, తదుపరి షష్ఠ స్థానమందు సంచరించును. గురుడు కన్యారాశి సంచారం ధనలాభము, కుటుంబ సౌఖ్యమును, తులారాశి సంచారకాలం ఆపదలను కలిగించును. శని ధనూరాశి సంచారం పుత్ర మూలక క్లేశములను, బుద్ధిమాంద్యం, వృశ్చికరాశి సంచార కాలం మాతృమూలక క్లేశములు, బంధు విరోధము, సౌఖ్యహాని. రాహువు సింహరాశి సంచార కాలం శరీర కష్టములు, భయాందోళనలు, కర్కాటక రాశి సంచార కాలం ధనహాని, స్థానచలన సూచనలు. కేతువు కుంభరాశి సంచార కాలం మానసిక భయాందోళనలు, మకరరాశి సంచార కాలం సుఖ సంతోషములు.

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు, కేతువు ఆగష్టు 17 నుండి యోగింతురు. శని, రాహు బలములు లేవు. ఈ రాశివారికి శుభా శుభ మిశ్రమ ఫలితములు. ఉపాధ్యాయులకు జూన్ 19 నుండి అక్టోబరు వరకు సంకటకాలము. విద్యార్థులు అతికష్టముచే ఫలితములు సాధింతురు. వ్యాపారులకు సంవత్సరాంతములో ధనలాభము, వైద్యులు, న్యాయవాదులు, వృత్తి పనివారలు, కళాకారులు, పౌల్ట్రీలు, పాడిపరిశ్రమ, వ్యవసాయ రంగములవారికి నవంబరు నుండి కొంత అనుకూల ఫలితములు. రియల్ ఎస్టేటు వ్యాపారులు సంవత్సర ప్రారంభము నుండి నవంబరు వరకు నష్టములను చవి చూడవలసి వచ్చును. రాజకీయ నాయకులకు కొంత గడ్డు కాలం.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య **'1'**. 3,4,5,9 సంఖ్యలూ, తేదీలు ఆది, మంగళ, బుధ వారములు కలసిన మరింత మంచిది. రాహు దోష నివారణకు దుర్గాస్తోత్ర పారాయణలు జరిపిన మంచిది. అర్ధాష్టమ శని దోష నివారణకు శివాభిషేకములు జరుపుట, శివ దర్శనము చేయవలయును. స్త్రీలు శుక్రవార నియమములు ఆచరించిన మంచిది. సుబ్రహ్మణ్యారాధన శుభములను చేకూర్చును.

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.